**ఎం.ఎస్.క్రియేటివ్ పాఠశాల (తెలంగాణ)**

**నిరంతర సమగ్ర మూల్యాంకనం**

**నమూనా ప్రశ్నాపత్రం – 1 (2018–19)**

**ద్వితీయ భాష : తెలుగు**

**తరగతి : 10వ** **పార్టు – ఎ & బి ( మార్కులు : 80 )** **సమయం : 3.15 ని॥**

**విద్యార్థులకు సూచనలు :**

**1.** మొదటి 15 ని॥లు ప్రశ్నాపత్రం చదువుటకు కేటాయించాలి. అర్థం చేసుకుని, జవాబులు రాయాలి.

**2.** పార్టు 'ఎ' కు సంబంధించిన సమాధానాలను ప్రత్యేక సమాధాన పత్రంలో రాయండి. జవాబులు రాయడానికి 2:30 గ॥లు ఉపయోగించాలి.

3. పార్ట్ "బి" లో సమాధానాలు ఆయా ప్రశ్నల దగ్గర కేటాయించిన స్థలంలోనే రాయాలి. చివరి 30 నిమిషాలలో పూర్తి చేసి, పార్ట్ "ఎ" సమాధాన పత్రమునకు జతచేయాలి.

**I. అవగాహన – ప్రతిస్పందన :**

**1) కింది పరిచిత గద్యమును చదివి ఖాళీలను పూరించండి.** **5×1= 5మా**

పి.వి.నరసింహారావు 1983లో నిజాం రాష్ట్ర వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనడం చేత రాష్ట్రంలో ఎక్కడా చదువ కుండా ఆయనను కట్టడి చేశారు. పై చదువుల నిమిత్తం ఆయన మహారాష్ట్ర లోని పూణె చేరుకున్నాడు. అక్కడ బీయస్సీ పూర్తి చేశాడు. నాగపూర్ విశ్వ విద్యాలయంలో ఎల్.ఎల్.బి పట్టా పొందాడు. హైదరాబాద్ తిరిగివచ్చి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావువద్ద జూనియర్ ప్లీడర్ గా పనిచెసాడు. బూర్గుల వ్యక్తిత్వం న్యాయశాస్త్రంలో వారికి గల పరిజ్ఞానం, వారు కేసులు వాదించే తీరును బాగా పరిశీలించేవారు. వారి అడుగు జాడలలో నడుస్తూ మంచి న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నాడు.

1) పి.వి.నరసింహారావు 1938లో ______________ లో పాల్గొన్నారు.

2) బియస్సీని ____________ లోని పూణె లో పూర్తి చేశాడు.

3) నాగపూర్ విశ్వ విద్యాలయం నుండి ________________ పొందాడు.

4) పి.వి.నరసింహారావు __________________ వద్ద ప్లీడర్ గా పనిచేశారు.

5) మంచి న్యాయవాదిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి ____________________ .

**2) కింది అపరిచిత గద్యాన్ని చదివి ఐదు ప్రశ్నలు తయారు చేయండి.** **5×2=10మా**

ఎర్రకోట మీద ప్రధాన మంత్రి ఎగురవేసే జెండా నుంచి మీ పాఠశాలలో ఎగురవేసే జెండా వరకు దేశంలో కనిపించే జాతీయ పతాకాలన్నీ ఒకే చోట తయారవుతాయి. కర్ణాటకలోని హుబ్లీలో ఉన్న కర్ణాటక ఖాదీ గ్రామోద్యోగ సంయుక్త సంఘంకు మాత్రమే జెండాల తయారీకి అనుమతి ఉంది. దేశం మొత్తానికి అవసరమైన జాతీయ పతకాలను ఈ సంఘమే అందజేస్తుంది. ఈ జెండాలను చేనేత ఖాదీ, నూలు, ఉన్ని, సిల్క్, వస్త్రాలతోనే రూపొందిస్తారు.

1) ప్రధాన మంత్రి జెండాను ఎక్కడ ఎగుర వేస్తారు ?

2) జాతీయ జెండాలు ఎక్కడ తయారవుతాయి ?

3) జాతీయ జెండాలు తయారు చేయడానికి అనుమతి కలిగి వున్న సంస్థ ఏది ?

4) ఏ ఏ రకాల వస్త్రాలను జెండా తయారీకి వాడతారు ?

5) ఖాదీ గ్రామోద్యోగ సంయుక్త సంఘం ఎక్కడ ఉన్నది ?

3) కింది పద్యాలలో ఒకదానిని పూరించండి. 1×5= 5మా

పరహితము --------------------

-----------------------------

------------------- పర్వేందుముఖీ!

( లేదా )

నోచిన తల్లిదండ్రికి ------------------

-----------------------------

------------------- కరుణాపయోనిధీ.

## II. స్వీయరచన : ( 32 మార్కులు )

**అ) క్రింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో జవాబులు రాయండి. 4×4=16మా**

4) జ్ఞానం గురించి గాంధీగారేమన్నారో గాంధీ తాత శతకం ఆధారంగా రాయండి.

5) "పరిష్కారం" పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.

6) మీకు నచ్చిన సంగీత వాయిద్యం పేరేమిటి? దాని గురించి ఐదు వాక్యాలు రాయండి?

7) వివాహం చేయడానికి వధువు తల్లిదండ్రులు వరుడు ఎలా ఉండాలని కోరుకుంటారు? ఎందుకు ?

**ఆ) క్రింది ప్రశ్నలలో ప్రతి భాగం నుండి ఒక ప్రశ్నకు పది వాక్యాలలో జవాబులు రాయండి. 2×8=16మా**

8) పోతన గారు రాసిన పద్యాల ద్వారా మీరు ఏ ఏ మంచి విషయాలు గ్రహించారో రాయండి.

( లేదా )

జల సంరక్షణ గురించి మీ సొంత మాటల్లో రాయండి.

9) బంగారు తెలంగాణ నిర్మాణానికై ప్రభుత్వం మరియు ప్రజలంతా కలిసి ఏవిధంగా కృషి చేయాలి?

( లేదా )

"నోరు లేని జీవాల పట్ల మనం కరుణ చూపించాలి" ఈ వాక్యాన్ని సమర్థిస్తూ రాయండి.

## III. సృజనాత్మకత : ( 8 మార్కులు )

**క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 1×8=8మా**

10) మీ గ్రామంలో నిర్వహించే 'హరిత హారం' కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

11) వరకట్న దురాచారంపై ఇద్దరు మిత్రుల మధ్య జరిగే సంభాషణ రాయండి.

12) మీ పాఠశాలలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు అందరినీ ఆహ్వానిస్తూ ఒక ఆహ్వాన పత్రికను తయారు చేయండి

## పార్ట్ – బి

**సూచన :– జవాబులు ప్రశ్నాపత్రంలోనే రాసి, ప్రధాన జవాబు పత్రానికి జతపరచాలి.**

**I. పదజాలం ( 10 మార్కులు )**

**అ) క్రింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.** **2×1=2మా**

1) వివేకము : ____________________

2) మార్గదర్శి : ____________________

**ఆ) సరియైన సమాధానమును సూచించే A/B/C/D అక్షరాన్ని బ్రాకెట్లలో రాయండి.** **8×1=8మా**

3) "ఆనందించిన" ఈ పదానికి అర్థం గుర్తించండి. ( )

A) సింహాలు B) ఎద్దులు C) కుక్కలు D) పక్షులు

4) పండుగరోజు నాన్న నాకు కానుక ఇచ్చాడు. ( గీత గీసిన పదానికి అర్థం ) ( )

A) గతి B) బహుమతి C) మనసు D) ముక్తసరి

5) ' ఇష్టము , కోరిక ' అనే పర్యాయ పదాలు కలిగిన పదం. ( )

A) ధర B) దయ C) ధర్మం D) అభీష్టం

6) వృషభం దున్నుతుంది. ఆ ఎద్దు పొలంలో రైతుకు సహకారి.
ఈ వాక్యం లోని సమానార్థక పదాలు ( )

A) వృషభం – ఎద్దు B) ఎద్దు – దున్ను

C) వృషభం – పొలం D) రైతు – పొలం

7) " నవ " అనే పదానికి నానార్థాలు. ( )

A) తొమ్మిది , పాత B) తొమ్మిది , కొత్త

C) ఎనిమిది , కొత్త D) ఎనిమిది , పాత

8) " కర్జం " అనే పదానికి ప్రకృతి పదం. ( )

A) కర్త B) కర్మ C) క్రియ D) కార్యం

9) దిశ, దీపం , దివ్వె , దెస ఈ పదాలలోని ప్రకృతి – వికృతులు వరుసగా ( )

A) దిశ, దెస, దీపం, దివ్వె B) దెస, దిపం, దివ్వె, దిశ

C) దిశ, దీపం, దెస, దివ్వె D) దీపం, దిశ, దివ్వె , దెస

10) "పక్షి" అను పదానికి ఉత్పత్త్యర్థము. ( )

A) రెక్కలు కలది B) పచ్చదనంతో కూడినది

C) పక్షములు కలది D) పక్షము లేనిది

**II. వ్యాకరణాంశాలు :- ( 10 మార్కులు )**

**సరియైన సమాధానమును సూచించే A/B/C/D అక్షరాన్ని బ్రాకెట్లలో రాయండి. 10×1=10మా**

11) ద్విగు సమాసానికి ఉదాహరణ ( )

A) తల్లిదండ్రులు B) కూరగాయలు

C) నాలుగెకరాలు D) రాత్రింబవళ్ళు

12) కింది వానిలో ద్వంద్వ సమాస పదమేది. ( )

A) సప్తఋషులు B) అన్నదమ్ములు

C) త్రిమూర్తులు D) పంచభూతాలు

13) చేలకు + ఇవి కలిపిరాసినచో ( )

A) చేలకువి B) చేలకివి

C) చేలకి D) చేతులకివి

14) "విద్యార్థి" ఈ పదాన్ని విడదీయండి. ( )

A) విద్య + అర్థి B) విధ్యా + అర్థి

C) విధ్య + అర్థి D) విద్యా + అర్థి

15) లడ్డు మనది కాదు, అతనిది కాదు, నాదే.. ఈ వాక్యంలో నామవాచక పదం. ( )

A) నాది B) మనది

C) అతనిది D) లడ్డు

16) కింది వాక్యాల్లో భవిష్యత్ కాలానికి చెందిన వాక్యం. ( )

A) లలిత పుస్తకాలు కొంటుంది. B) లలిత పుస్తకాలు కొంటున్నది.

C) లలిత పుస్తకాలు కొన్నది. D) లలిత పుస్తకాలు కొంటూ ఉన్నది.

17) నడుస్తున్నది – అను క్రియకు అసమాపక రూపం. ( )

A) నడిచి B) నడిచింది C) నడక D) నడుస్తుంది

18) జాకీర్ హుస్సేన్ తబలా వాయిస్తాడు" ఈ వాక్యంలో కర్తను గుర్తించండి. ( )

A) జాకీర్ B) హుస్సేన్ C) తబల D) వాయిస్తాడు

19) వర్షాలు పడటం ____ పంటలు పండుతాయి. ఈ వాక్యంలో లోపించిన విభక్తి ( )

A) కొరకు B) వలన C) అందు D) యొక్క

20) రాజు గుడికి వెళ్ళాడు. దానం చేసాడు. ( )

( పై వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మారిస్తే )

A) రాజు గుడికి వెళ్ళాడు కాబట్టి దానం చేశాడు.

B) రాజు గుడికి వెళ్ళాడు కానీ దానం చేయలేదు.

C) రాజు గుడికి వెళ్ళాడు మరియు దానం చేసాడు.

D) రాజు గుడికి వెళ్ళి దానం చేసాడు.